## డిమెన్షియా లేక బుద్ధి స్వాధీనంలో లేకపోవుట



డిమెన్షియా అను పదము మెదడులోని కలవరములను ముఖ్యముగా మనిషి యొక్క జ్ఞాపకశక్తి మరియు ప్రవర్తన లోపాలను వర్ణించును. ఆల్జీమిర్స్ వ్యాధి 50-60% వరకు డిమెన్షియా వున్న వ్యక్తులలో కనపడును. డిమెన్షియాలో వాస్కులర్ (రక్తనాళముల) డిమెన్షియా, ఫ్రాంటో టెంపోరల్ డిమెన్షియా మరియు ల్యువీ బాడీ అను రకములు కలవు. ఈ వ్యాధి ముఖ్యముగా వయసుపైబడిన వాళ్ళలో కనపడును, కాని 65 సం. ముందుగా కూడ మొదలవుతుందనే విషయము ఇప్పుడు తెలియుచున్నది.


## లక్షణములు

జ్ఞాపకశక్తి నశించుట, అలవాటైన పనులు చేయటం కష్టతరమగును, ఒకభాషలో మాట్లాడుట కష్టము, సమయము సందర్భాను కూలముగా పరిస్తితులకు తగినట్లు మసలుకొనలేకపోవుట, విచక్షణా జ్ఞానము తగ్గుట లేక నశించుట, వివిధ పనులను గుర్తుచేసుకొనుట కష్టతరమగు ను, వస్తువులను ఉంచి మరచిపోవుట, స్వభావములోను, ప్రవర్తనలోను మార్పులు, ప్రత్యేక గుణములలో మార్పులు, ధైర్యముగా ఒక కార్యమును ప్రారంభించు గుణమును కోల్పోవుట, డిమెన్షియా పెక్కు అపోహలతోను కళంకముతోను చుట్టుముట్ట బడియున్నది. ప్రపంచములో చాలామంది డిమెన్షియా (బుద్ధి స్వాధీనములో లేకపోవుట).

దీనిని వార్దక్యములో కూడుకున్న లక్షణములుగా పరిగణిస్తున్నారు. చాలామంది ఈ వ్యాధి ఉన్నచో ఏమీ చేయలేమని నమ్ముచున్నారు. కాని ఇది నిజం కాదు. ఈ లక్షణములకు నిర్మూలన లేకపోయినను, ప్రపంచ వ్యాప్తంగా ఆల్జీమిర్ అసోసియేషన్ వారు దీని గురించి సలహా, సంప్రదింపులు సమాచారముతో చేయూతనిచ్చున్నారు.

## ప్రపంచ ఆల్జీమీర్ దినోత్సవము

బుద్ధి స్వాదీనంలో లేనివాళ్ళు, వాళ్ళని కనిపెట్టుకుని ఉన్నవాళ్ళను ఒకచోట కలుపుటకును మరియు ఆ వ్యాధి గురించిన అపోహలను తొలగించుటకు అంతర్జాతీయ ఆల్జీమీర్ అసోసియేషన్ వారు ప్రపంచ ఆల్జీమిర్ దినోత్సవమును ప్రతి సంవత్సరము సెప్టెంబరు 21న జరుపుచునాన్నరు. ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఆల్జీమీర్స్ అసోసియేషన్ మరియు ఆల్జీమీర్స్ డిసీజ్ ఇంటర్నేషనల్ వారు ప్రపంచములో ప్రసారమాధ్యమాలు, కార్యక్రమ ప్రణాళిక నిర్వాహకుల అవగాహనకు, క్రమపద్ధతిలో కలుపు ప్రక్రియగా ఈ ప్రపంచ ఆల్జీమిర్ దినోత్సవమును జరుపుచున్నారు. డిమెన్షియా తో బాధపడువారిని ప్రోత్సహించి వీరి నైపుణ్యంతో వారి జీవితాలు మెరుగు పరచటమే వీరి ముఖ్యోద్ధేశము.




## ప్రపంచ ఆల్జీమీర్ రిపోర్ట్ 2010

ఆల్జీమీర్ డిసీజ్ ఇంటర్నేషనల్ వారు డిమెన్షియా యొక్క ప్రభావము ప్రపంచము పై ఎలా ఉంటుందో ఈ దినమున, రెండవదియైన రిపోర్ట్ లో విన్నవించుకుంటున్నారు. ఈపత్రములో డిమెన్షియా వల్ల ప్రపంచ వ్యాప్తముగా కలుగు ఆర్దిక ఖర్చులు వాటి ప్రభావను తెలియబరచడమైనది. ఈ పత్రములో డిమెన్షియాతో కూడిన మరణములు పరాధీనమైన జీవితములు ఆ రోగులను చూసుకొను వారి బాధలు చెప్పబడినవి. www.alz.co.uk/WAD2010.

ఈ రిపోర్ట్ 21సెప్టెంబరు నుంచి లభ్యమగును.

**ALZHEIMER'S AND RELATED DISORDERS SOCIETY OF INDIA**
**HYDERABAD DECCAN**
Room # 3, Memory Clinc, Ground Floor, Department of Neurology,
Nizam's Institute of Medical Sciences (NIMS),
Punjagutta, Hyderabad - 500 082 (A.P) India.
Tel: +91 40 6610 3413; E-mail: ardsihyd@gmail.com
Website: www.ardsihyd.org

**Registered Address**
8-2-332/5, Road # 3,
Banjara Hills,
Hyderabad - 500 034. (A.P) India.

Reg No. 561/2009,
A.P Societies Registration Act, 2001

# డిమెన్షియా
# ఆచరణకు ఇదే తగిన సమయం




**World Alzheimer's Day**
**21st September**

# మీరు ఏమి చేసెదరు ?

అంతర్జాతీయ దీర్ఘాయుష్షు కేంద్రం వారు దీని గ ంరించి ఆలోచిస్త ంన్నారు. నా ఊహ ప్రకారము అల్జీమిర్ వ్యాది ఒక వ్యక్తి ఆత్మ స్థైర్యాన్ని సమూలంగా నాశనం చేస్తుంది.

గణాంకాలను బట్టి చూసిన యెడల, ఈ వ్యాది గ ంరించి ఒక రోజే కాక ప్రతి రోజు కూడ ఆలోచించ వలెను. కావున ఈ నేపద్యంలో అల్జీమిర్స్ గూర్చి ఏడా ది పొడవున జనులలో అవగాహన పెంచుటకు మేము క ృషి చేయుచున్నాము

**డా. యస్. డి. గోయల్.**
గౌరవనీయ ప్రెసిడెంటు
అంతర్జాతీయ దీర్ఘాయుష్షు కేంద్రం



ప్రీతి గోపాల్ దత్తా రే
సెక్రటరీ & డైరెక్టర్
ARDSI, కొలకత్తా అద్యాయము

ఈ ప్రపంచ అల్జీమిర్స్ దినోత్సవము నాడు నేను కోరుకునేదేమనగా డిమెన్షియా బాదితులను వారి క ంటుంబాలను దేవుడు చల్లగా చూడాలని. ఈ ఏడాది మూడొంతులు నేను డిల్లీలో జరగబోయె ARDSI డిమెన్షియా శిఖరాగ్ర సమావేశములలో పాల్గొంటాను.

మాకు జీవితములో చెక్కు చెదరని జ్ఞాపకశక్తి, స్మారక స్థితి ఇవ్వమని.నేను భగవంతున్ని ప్రార్ధిస్తున్నాను మరియు అందరికి నేను గుర్తు చేసేదేమనగా "గుర్తుంచుకోలేని వారిని మీరు గుర్తుంచుకోండి".



రుఖ్ షానా అన్సారీ
సెక్రటరీ & డైరెక్టర్
హైదరాబాద్ డెక్కన్ అద్యాయము

WAD 2010 సంఘటన ధృష్ట్యా ARDSI హైదరాబాద్ డెక్కన్ అద్యాయము వారు ఒక "మెమరీ వాక్ " ను ఏర్పాటు చేస్తున్నారు.

ఈ "మెమరీ వాక్" వలన జనులలో అవగాహన పెరుగుట, తోటివారిలో ఈ డిమెన్షియా తో బాధపడు వారి పట్ల బాధ్యత ఐక్యతా భావము ఏర్పడి సహాయము చేయుటకు ఉద్యుక్తులగుదురు. ఇందులో 450-500 మంది పాల్గొనెదరని నా అంచనా.



శ్రీకాంత్. పి. క్రిష్ణన్
సెక్రటరీ, తిరువనంతపురం అధ్యాయము

ఈ అల్జీమిర్స్ రోజు 2010 సందర్బముగా, యువతను చైతన్యవంతులను చేసి వారి లో పెద్దవాళ్ళను , అమ్మమ్మ తాతయ్యలను ఎలా జాగ్రత్తగా చూసుకొనవలెనో స్కూళ్ళు, కాలేజ్ ద్వారా తెలియజేయబడుతుంది. 24 x 7 హెల్ప్ లైన్ ని ప్రారంభించి, సహాయ, సలహా, సహకారాలు అందించి, ప్రధాన సహకారులకు సహాయా న్ని అందించి, మిగిలిన వారి కొరకు ఒక స్వయం సహాయక సంఘాలను ప్రారంభించదలచుకొంటున్నాను.



యోగేష్ షా
M.D , FAAFP, CMD

ఈయన అల్జీమిర్స్ వ్యాధిని ప్రారంభ దశలోనే కనుగొని వైద్యం అందించవలెనని ఉత్సుకతోనున్నారు.




## ఆచరణకు సమయం ఇప్పుడు ఆసన్నమైనది

ప్రస్తుతము ప్రపంచములో 3 కోట్ల 60 లక్షల మంది డిమెన్షియా తో బాధ పడుచున్నారు. ఇది ముమ్మందు 2030 నాటికి 66 మిలియన్లు, 115 మిలియన్లు 2050 నాటికి పెరగవచ్చును. డిమెన్షియా యొక్క పర్యవసానం చాలా భయంకరముగా వుండును. ఈ వ్యాధిగ్రస్తులే కాక వారి కుటుంబాలు వారి చుట్టుప్రక్కల వాళ్ళు పైనకూడా సామాజిక పరంగా దపప్పరిమాణాలు వుంటాయి. ఈ వ్యాధి గురించి సరియైన అవగాహన లేకపోవుట వలన దీనిని ఉద్దేశించుటకు సరిపోవు నిధులు కేటాయింపబడుటలేదు. కాని దీని గురించి త్వరిత గతిన పనిచేయవలెను. అందుకొరకు ప్రపంచ వ్యాప్తంగా డిమెన్షియా ఆల్జీమిర్స్ కు ప్రాధాన్యత పెరుగుటకు దిగువ సూచింపబడిన 6 సూత్రములను పాటించవలెను.

- సరియైన పద్ధతిలో ఈ వ్యాధి గురించి అవగాహన అవసరము.
- ఈ వ్యాధితో భాధ పడేవారి మానవ హక్కులను గౌరవించవలెను.
- ఈ వ్యాధిగ్రస్తుల యొక్క కుటుంబాలను, వారిని కనిపెట్టుకొని ఉన్నవారిని గుర్తిమచవలెను.
- ఆరోగ్యమునకు సాంఘిక సహాయములకు ఏర్పాటు చేయవలెను.
- వ్యాధి గుర్తించిన పిమ్మట అనుకూలమైన పద్ధతిలో వైద్య చికిత్స తప్పకుండా జరిపించవలెను.
- ఈ వ్యాధి నివారించుటకు సాంఘిక సంక్షేమ ఆరోగ్యపద్ధతులను మెరుగు పరచవలెను.

అందరూ వీటిని సాధించుటకు సహాయ పడగలరు కాని ఇప్పుడే ఈ పని మొదలుపెట్టాలి.

